

# ఉపహాస!

రాధేయ



ఒక్కటే ఆలోచన్ల దొంతర ప్రారంభమే కానీ తుదిలేని ఆలోచన్ల కలివిడి

ఆలోచన్ల కుంపట్లో పడి మిడతలా కొట్టు కుంటున్న హృదయం

ఆరోజు ఆదివారం కావడమే ఒక ఆనందం. వారంలో ఆర్రోజులూ పడ్డ మానసిక, శారీరక శ్రమకు కాస్త ఉపశమనం లభించే రోజు.

నిత్యయాంత్రిక జీవితంలో ఈ ఒక్కరోజూ విశ్రాంతిగా ఫీలయ్యేరోజు.

ఈ అమూల్య క్షణాలు నాకనుసన్నల్లోంచీ జారిపోకముందే జాగ్రత్తపడ్తూ 'శ్వేతరాత్రులు' కథల సంపుటిని ఆత్రంగా చేతుల్లోకి తీసుకున్నాను.

అంతవరకు దారాలుగా విస్తరించిన ఆలోచనలన్నీ మళ్ళీ ఉండలుగా చుట్టుకు పోయాయి. 'పుస్తకపఠనం'లోకి పరకాయ ప్రవేశం చేసిన నేను జీవ సమాధిలో 'ధ్యానయోగి'లా మారిపోతాను. పూర్తిగా చదివి మూసెయ్యగానే ప్రపంచాన్ని విశ్లేషించినంత సంతృప్తి.

జీవితం గురించి స్వప్నం ఒకటైతే వాస్తవం మరొకటి.

స్వప్నం దృశ్యాలను చూస్తే, వాస్తవం గాయాల్ని తడుముతుంది.

మధ్యతరగతి ఆశాజీవులు నిరంతరం ఆర్థిక సంబంధాలతో సంఘర్షణ పడుతూనే ఉంటారు.

నాన్నా...నాన్నా ..... ఒక్క మాట

బయట నుండి హడావుడిగా పరుగు లాంటి నడకతో దగ్గరికి వచ్చాడు సతీష్!

మౌనభంగం పొంది చటుక్కున తలెత్తి వాడివైపు చూశాను.

నాచూపుల్లో అంతరార్థం గ్రహించాడేమో గతుక్కుమని, మాటలు గొంతులోనే పూడుకుపోయాయి.

ఏం బాబూ! చెప్పు! ఆగిపోయావేం!.... వాడి మనసు చిన్న బోయిందని తెల్సుకొని ఆప్యాయంగా పల్కరించాను.

వాడి ఉత్సాహం మళ్ళీ పుంజుకుంది. దగ్గరగా వచ్చి కూర్చున్నాడు. వాడుస్కూలులో ఎనిమిదవ తరగతి చదువుకొంటున్నాడు.

ఈరోజు మా క్లాసు మాస్టారుగారు అందర్నీ ఒక ప్రశ్నవేశారు.

ఏమిటది చెప్పు! నీకు తెలియకుంటే నేను చెప్తానుగా.... అన్నాను.

అందరం అక్కడే చెప్పేశాం!

ఇంతకీ ఏ విషయం? ఆ విషయం పట్ల నాకు ఆసక్తి పెరిగింది.

కల్సిపోయింది. సత్యా! చూశావా బాబు ఏమంటున్నాడో? నాలాగా టీచర్ అవుతాడట. పుస్తకం మూసి అన్నాను.

అ... ఆ.. విన్నానండీ మీ తండ్రీ కొడుకుల మాటలు! మీతోనే వేగలేకున్నాను ఇంక వాడూ టీచరైతే అంతే... ఏమైతే ఏం లెండి! నాకూ ఈ చాకిరికీ నిష్కృతిలేదు. ఇంక ఈ జీవితానికి తృప్తి లేదనుకుంటాను! అంతకన్నా నేను చేసేదే ముంది.

అరె... అదేమిటి! నీ బాధకు కారణం ద్వారానైనా మన ఆడపిల్లల జీవితాలు కుదుటపడకపోతాయా! అన్న ఆశ. మీరే! చెప్పండి. నాది దురాశ అంటారా? నేనేమైనా నంకుచితంగా ఆలోచిన్నున్నానంటారా? నావరకైతే ఈ తృప్తిచాలు! కానీ మన పిల్లలైనా ఈ నాగరిక ప్రపంచంలో తృప్తిగా బ్రతికితే నాకంతే చాలు!

ఆ కళ్ళలో పొంగే కన్నీటి జీరల్ని నాకు తెలియకుండానే తుడుచుకోవాలని ప్రయత్నం చేసింది. సాధ్యం కాలేదు!




ఏమంటే.... మీరంతా బాగా చదివి పెద్దవాళ్ళయ్యాక ఎవరెవరు ఏం చేస్తారు?

మీరెలాంటివారు కాదలుచుకున్నారు? అన్నారు.

మరి నీవేం సమాధానమిచ్చావ్.. అని అడిగే లోపే తనే అందుకొని చెప్పేస్తున్నాడు.

'ు రేమో... నా ఫ్రెండ్స్ వాసు, రమేష్, దీపు, భాగ్య, సుభాషిణి వీరంతా డాక్టరు, లాయర్, డిటెక్టివ్, సైంటిస్టులూ 'న్నారు. మరి నేనేమో... నీలాగా 'ని చెప్పాను. ఆ మాటతో 'మెన 'గర్వం' తొణికిన

సంతృప్తిగా బుగ్గపై

ఉత్సాహంతో

'త్తాడు!

పడుతున్న

'షణ విని

మునిగి

'మెత్తగా,

ఆమెది.

· వెనకా

'పరేషన్

'క పోతివి,

కూతురు

'ర్రరు ఆడ

'మొండి

'ంజనీరో

'తాడట,

'ండులో

ఏమిటో ఇప్పటికీ నాకర్థం కావడం లేదు! నువ్వు కోల్పోయిన స్వేచ్ఛ ఏమిటో చెప్పుమరి! 'టీచర్' వృత్తిపట్ల నీకెందుకింత నిరసన! ఇలా వచ్చి కాస్త చెప్పు! తెల్సు కుంటాను!

ఏం చెప్పమంటారు? మానాన్న టీచరే!

ఆయనకు నేనొక్కదాన్నే నంతాన మైనప్పటికీ, ఆయన నన్నెంత ప్రేమగా పెంచినా అటు స్కూల్లో ఆయన విద్యార్థిగా, ఇటు ఇంట్లో కూతురిగా భయం భయంగా మసులుకునే దాన్ని! ఆయన సర్వీసంతా మారుమూల పల్లెల్లోనే గడిచిపోయింది! నా చదువు కూడా హైస్కూలుతోనే ఆగిపోయింది. చదవాలని ఆశవున్నా అవకాశం లేక అంతటితోనే సంతృప్తి పడ్డాను.

ఆ తర్వాత.... వెతికి వెతికి మిమ్మల్ని భర్తగా తెచ్చారు. మీతోబాటు పన్నెండేళ్ళుగా పల్లెటూళ్ళలోనే జీవితం గడిచిపోయింది. ఇప్పటికైనా ఏదో ఒక విధమైన టౌనులో కాపురమున్నానని తృప్తి పడ్డానికి వీలులేదు. మీరు రోజూ క్యారియర్‌తో, బస్సుల కోసం ఎదురు చూపుల్తో నిలబడి పల్లెటూరికి పోయి రావల్సిందే. జీతానికీ, జీవితాలకు లంకె కుదరని ఉద్యోగం. అవసరాలకు మించని సంపాదన. జీతమంతా కుటుంబ ఖర్చులకూ... పిల్లల స్కూలు ఫీజులకూ పోతే ఇంక ఈ ఆడపిల్లలకి పెళ్ళిళ్ళు తలుచుకుంటేనే ఒళ్ళు జలదరిస్తుంది. మనలాంటి ఉద్యోగిని వెతికి తెచ్చుకోవాలన్నా శక్తిచాలని జీవితం.

ఇలా ఎంత కాలం చెప్పండి!

ఏదో మనబాబైనా ఏ డాక్టరో, ఇంజనీరో అవుతాడనే ఆశ. కనీసం వాడి జీవితం జీతం ఆశాజనకంగా ఉంటుందనే ఆశ. వాడి

ఛ.... ఛ.... ఎందుకు బాధపడ్తావ్! నీ ఆశ దురాశ మాత్రం కాదు. నీ ఆవేదనకూ అర్థం ఉంది నేను కాదనను. కానీ నాకు తెలియ కుండా నీలో ఇంతటి మానసిక సంఘర్షణ ఉందనుకోలేదు సుమా!

శ్రీమతి తన మనసులోని బాధను పైకి వెల్లడించి సేద తీర్చుకుంది!

నాలో అంతస్సంఘర్షణ మళ్ళీమొదలైంది! పుస్తకం చదవాలన్న ధ్యాసలేదు.

నిజమే! సత్య ఆవేదనలో అర్థం లేకపో లేదు. మేమిద్దరం. మాకు ముగ్గురు. రోజూ ఇంటెడు చాకిరీ. మసకచీకట్లో ఐదుగంటలకే ఆమె దినచర్య ప్రారంభం. ఏడుగంటలకే నాకూ, పిల్లలకూ క్యారియర్లు రెడీ చెయ్యాలి. ఉదయం తినడానికి టిఫిన్లు, స్నానపానాలు. మేమంతా వెళ్ళిపోగానే మిగిలిన చాకిరీలో భాగంగా బట్టలు ఉతకటం వగైరాలతో మధ్యాహ్నం ఒంటిగంటదాకా ఒకటే హడావుడి. తర్వాత భోంచేసి కనీసం ఒక గంట రెస్టైనా తీసుకోకుండా ఉతికిన బట్టలు ఇస్త్రీ చెయ్యటం, ఊడిపోయిన బొత్తాలు, చేతికుట్లతో కుట్టుమిషనుపని సాయంత్రం ఐదు దాకా సాగుతుంది.

ఐదుగంటలకు బయటికి వెళ్ళిన మేమం తా గృహప్రవేశం చెయ్యటం! తరు వాయి కాఫీలు, చిరుతిండ్లు, రాత్రి వంటలు, కొళాయి నీళ్ళు వగైరాలతో భోజనాలయ్యేసరికి దాదాపు రాత్రి పది అవుతుంది.

అప్పుడైనా కాస్త టీ.వి. దగ్గర కూర్చుందా మనుకుంటే ఈ దినచర్యలో అలసటతో కళ్ళు మూతలు పడ్తాయి.

మేం చదువుకుంటూ, రాసుకుంటూ

ఉండగానే తాను నిద్రలోకి జారుకుంటుంది.

మళ్ళీ మాకంటె ముందుగానే లేచి తన దినచర్యలో కల్సిపోతుంది.

ఈ నిరంతర దినచర్యలో తానేం కోల్పోతున్నదీ, కూడా తెలియని పరిస్థితి. ఆదివారాలైతే మరీ ఎక్కువ పని. అందరూ ఇంట్లోనే ఉంటారు కనుక అందరి అభిరుచుల్నీ తృప్తి పరచాలి తప్పదు!

ఇదంతా నా స్మృతి పథంలో మెదుల్తూనే ఉంది.

దృశ్యాలు దృశ్యాలుగా నా కళ్ళముందు పర్చుకుంటున్నాయి.

ఈ ఇంటెడు చాకిరీకి సహాయంగా మరొక పనిమనిషిని కుదుర్చుకుందామనుకుంటే నాకొచ్చే జీతానికి ఆ అవకాశమూలేదు.

పోనీ ఎలాగైనా అవకాశం కల్పించుకొని కుదుర్చుకుందామని ఆలోచించాను. ఆమె కిచ్చే జీతం కాక అన్నపానాలతో కలిస్తే కుటుంబ సభ్యుల సంఖ్య మరొకటి పెరుగుతుంది.

మరి ఈ సమస్యకు పరిష్కారమేమిటి?

మరి ఈ చాకిరీకి నిష్కృతి ఏమిటి?

మళ్ళీ ఆలోచన్ల దొంతర!

తేనె తుట్టె కదిలింది

"సంకెళ్ళు తెగ్గొట్టినా పారిపోని పతివ్రత ఇల్లాలు!"

ఏదోఒక పుస్తకంలో లీలగా మెదిలిన ఈ వాక్యం తనను చూసినప్పుడల్లా గుర్తుకు వస్తుంది.

సగటు మనిషి ఆయుర్ధాయంలో "సగం నిండుకుంటున్న పరిష్కారం దొరకని సమస్య.

ఎన్నాళ్ళ మౌనపోరాటం...

ఎన్నాళ్ళు మౌనహింస.... భరిస్తుంది.

నాన్నా.... నాన్నా .... నా ప్రశ్నకు జవాబు చెప్పవూ? ఎదురుగా నిలిచి సూటిగా ప్రశ్నిస్తున్న పదేళ్ళు నిండిన బేబివైపు చూశాను.

'సృజన' అని పేరు పెట్టినా ఇంటిల్లిపాదీ బేబి అని ముద్దుగా పిలిచే అలవాటు. అందరికంటే చిన్నదైనా మాటలు మాత్రం చలాకీగా మాట్లాడుతుంది.

'పిట్టకొంచెం కూత ఘనం' అంటూంటారు ఇరుగుపొరుగువారు.

ఏం బేబి ఏం కావాలి? చెప్పమ్మా!

మా తెలుగు వాచకం వెనుక 'ఇద్దరు పిల్లలు ఇంటికి అందం' అని ఉందిగదా! అంటే ఏమిటి నాన్నా!

ఓస్! అదా! అంటే మాలాంటి అమ్మానాన్నాలకు 'ఇద్దరు పిల్లలు మాత్రం చాలు' అని

ఓహో! అలాగా... అందుకేనేమో అమ్మకు కోపమొచ్చినప్పుడల్లా నువ్వు వద్దన్నా పుట్టావ్! మీ నాన్న చెప్పితే విన్నాడు కాదు! అని నాపై విసుక్కుంటుందిగా.

అది తమాషా కులేమ్మా! నిన్ను ఉడికించడానికి అలా అని వుంటుంది.

ఆ... అదేం లేదు... నువ్వు కూడా వాడికైతే అన్నీ బాగా కొనిస్తావ్!

వాడెంత అల్లరి చేసినా కోప్పడవ్! అంది బుంగమూతితో.

అక్కయ్యా! అన్నా! నువ్వూ! నాకు ముగ్గురూ ఒక్కటేనమ్మా!

అలాంటిభేదాలుండవ్! నిన్నుకూడా అన్న చదివే స్కూలులోనే నడువకుండా రోజూ రిక్షాలోనే పంపుతున్నాంగదా!

నీవు అడిగినవన్నీ కొనిస్తూంటాంగదమ్మా!

ఏమో మరి! నేనేదైనా పనికి పలుకకపోతే అమ్మనన్ను బాగా కోప్పడుతుంది. వాడినైతే ఏమీ అనదుగా..

నేను మీ అమ్మకు చెప్తానుగా మరి... ఎప్పుడైనా అలసటతో అలా విసుక్కుంటుందే తప్ప మీ అమ్మకూడా చాలా మంచిది.

ఈమాటతో తనకు బాగా నమ్మకం కుదిరినట్లయింది.

మెరిసేకళ్ళతో ఆడుకునే వంటసామగ్రితో హుషారుగా వెళ్ళిపోయింది!

మళ్ళీ ఆలోచన్ల పరంపర....

జవాబు దొరకని ప్రశ్నల దాడి!

శ్రీమతి సంఘర్షణకు మూలం ఏమిటి?

నాపట్ల అమితమైన విశ్వాసం!

అచంచలమైన ప్రేమాభిమానాలు.

పిల్లలపట్ల ఎనలేని వాత్సల్యం.

కానీ తనపట్ల ఏ మమకారం లేదు. ఏమీ ఆశించదు. అందరికోసం తపన.

తనలో నటనలేదు. ద్వేషం లేదు.

తన మనసునిండా పరిపూర్ణ విశ్వాసం. స్వచ్ఛమైన ప్రేమ

ఆ ప్రేమ గుర్తించే తీరికలేని యాంత్రిక దైనందిన జీవితం.

ఆమెకు అప్పుడప్పుడూ వైరాగ్యం... నిర్లిప్తత... ప్రదానం చేసిందే తప్ప.... నేనేం చేశాను. నా భార్యగా, నాకుతోడునీడగా నా సహచరిగా ఆమెకు నేనేమిచ్చాను. ఓదార్పు! సానుభూతి తప్ప!

అలలు అలలుగా విస్తరించే ఆలోచనలు.

నిశ్చలమైన తటాకం లోకి రాయి విసిరినట్లుగా

వలయాలు, వలయాలుగా కదలుతున్న ఆలోచనలు

నీటికి విసరబడ్డ రాయి అడుగున కూర్చున్నా అలలు వ్యాపించడం మానలేదు. గట్టుకు తాకుతున్నాయి.

నాన్నా.... వారం రోజుల్నుండీ మా మాష్టారు ట్యూషను డబ్బులు అడుగుతున్నాడు ఇవ్వండి నాన్నా ఇచ్చేస్తాను... పెద్దమ్మాయి సునీత అర్థింపుతో ఆలోచన్లకు ఆనకట్ట పడింది.

పెద్దమ్మాయి సునీత ప్రకాశం స్కూలులో టెన్త్‌క్లాసు చదువుతోంది!

ఎప్పుడూ స్వచ్ఛంగా నవ్వుతూ ఉంటుంది. కోపతాపాలు ఆమడదూరంలో ఉంటాయి. అందర్నీ కలువుగోలుగా పల్కరించే మనస్తత్వం!

ఇప్పుడు లేవులేమ్మా! వారం రోజుల్లో జీతం రాగానే ఇస్తానుగా...

మా మాష్టారుగారితో చెప్పు!

అందరూ ఇచ్చారు! నేనొక్కదానే మిగిలి పోయాను నాన్నా!

అలాగేలేమ్మా! వారం రోజులు! నువ్వూ ఇచ్చేద్దువుగానీ!

అలాగే నాన్నా! నేనిప్పుడు ట్యూషనుకే వెళ్తున్నాను! మాష్టారిగారికి చెప్తానులే.

అదే కొలనులో మళ్ళీ రాయి... మరొకటి.. మరొకటి... వరుసగా ఆగిపడ్తున్న రాళ్ళు!

కలలన్నీ అలలు అలలుగా విస్తరించి విరిగి పడ్తున్నాయి. అయినా ప్రయత్నం ఆగదు. గట్టును ఢీకొంటున్నాయి.

ఒరుసుకు పోతున్నాయి!

ఆ అలల్లో కళ్ళుంచి మరీ దగ్గరగా చూస్తున్నాను. అవి అలలు కావు. ఒక సత్య, ఒక సునీత, ఒక బేబి... మరెందరో...లు

అవును! నిజం!

మధ్యతరగతి జీవితాలు మిథ్యా వలయాలు

తమకి తాము నచ్చజెప్పకుంటూ జీవితాలను గడిపే విచిత్రజీవులు!

తలుపులు తెరిచే వుంచినా పంజరానికి అలవాటు పడ్డ పక్షులు

గంతలు విప్పేసినా ఆగాడిచుట్టే పరిభ్రమించే విచిత్ర జీవులు!

ఆలోచన అలల్లో కవిత్వం పరిభ్రమించింది! కవిత్వం జీవితమై పరిభ్రమిస్తున్నది!

*